# ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగి దాదాపు పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా

**ఇన్స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఆంధ్ర ప్రదేశ్**

**నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సు**

***సెమినార్ తేదీలు: 12 -13 ఆగస్టు 2023***

***వేదిక: డా. బ్రహ్మారెడ్డి హాస్పిటల్ సెమినార్ హాల్, కృష్ణ కాంత్ ప్లాజా, శిల్పా బిర్లా కాంపౌండ్ రోడ్, కర్నూలు***

**Facebook live:** https://www.facebook.com/100087728810436/live_videos/

**YouTube live:**

**సెమినార్ నోట్:** 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి కొత్త ఆంధ్రప్రదేశ్ (AP), తెలంగాణా రాష్ట్రాలుగా వేరుపడినప్పటి నుండి రెండు రాష్ట్రాల ఆర్థిక నమూనా (అభివృద్ధి, పంపిణీ) నయా ఉదారవాద వృద్ధి నమూనాతోనే కొనసాగుతున్నాయి. ఏపీపై దృష్టి సారిస్తే, 2014 నుంచి టి.డి.పి. వై.యస్సార్ సి.పి. రెండు ప్రభుత్వాలు, ప్రైవేటీకరణ, భూసేకరణ, మార్కెటీకరణ వంటి విధానాలతోనే కొనసాగుతున్నాయి.

గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత వై.యస్సార్ సి.పి. ప్రభుత్వం కూడా ఓడరేవులను, విమానాశ్రయాలను, సెజ్ లను ప్రైవేటు కంపెనీలకు (ఉదా. గంగవరం, కృష్ణపట్నం అదానికి, ఎ.పి. సెజ్, కాకినాడ సెజ్ లను అరబిందోకు) విక్రయించే వెసులుబాటు కల్పిస్తోంది. భోగాపురం విమానాశ్రయం GMR కు అప్పజెప్పింది. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించి విక్రయించాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రయత్నిస్తుంది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అప్పగిస్తోంది. విద్యారంగాన్ని మరింత ప్రైవేటీకరిస్తోంది (ఉదా. బైజుస్ యొక్క ఉనికి పెరిగింది). ప్రైవేట్ కాపిటల్ మరింతగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కొత్త మార్గాలను ఆవిష్కరించింది. ప్రభుత్వ ఆస్తులను ప్రవేటుకు అప్పగించడం, గృహనిర్మాణం పేరుతో స్మార్ట్ టౌన్షిప్ల పేరుతో, పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నామన్న పేరుతో పలు జిల్లాల్లో అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుంది.

అయితే, దళితుల ఆధీనంలో ఉన్న ఈ అసైన్డ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడంలోని వాస్తవాలను పెట్టుబడిదారీ వర్గాలు, ఆధిపత్య కుల సమూహాల భూదాహాన్ని సులభతరం చేయడానికి ఉద్దేశించినదా అనే సందేహాన్ని కలిగిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వికేంద్రీకరణ గురించి మాట్లాడుతున్నా, దాని విధానాలు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రజాస్వామిక పద్ధతిలో ఏర్పడిన స్థానిక సంస్థలకు జవాబుదారీగా ఉండకుండా వాటికి సమాంతరంగా, గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో మొత్తం అధికారాలను కేంద్రీకృతం చేసుకోవడానికి వీటిని సృష్టించినట్లు కనిపిస్తోంది.

విభజన అనంతర కాలంలో ఎక్కువగా చర్చనీయాంశమైన అంశం 'నూతన ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం'. విభజన జరిగిన దాదాపు 10 ఏళ్ల తర్వాత కూడా ఒక మెగా క్యాపిటల్ సిటీ (అమరావతి) తో మూడు రాజధానుల అపరిష్కృత సమస్యను మనం ఎలా అర్థం చేసుకోవాలి? నయా ఉదారవాద నగరంగా నిర్మాణంలో ఉన్న రాజధాని నగర ప్రాజెక్టు అయిన అమరావతి ఆలోచనకు IRAP నుండి మనలో కొందరు మరికొంత మంది మేధావులు త్వరగా స్పందించగలిగారు. దానిని ఆధునిక పెట్టుబడిదారుల నగరంగా అభివర్ణించారు. తదనంతరం, 'మూడు రాజధానులు' నిర్మించాలనే ప్రతిపాదన వచ్చింది. అయితే ఇందుకు ప్రత్యామ్నాయం ఇంకా అర్థవంతమైన మార్గంలో రూపుదిద్దుకోలేదు. క్లుప్తంగా చెప్పాలంటే, ప్రస్తుత YSRCP ప్రభుత్వం అనేక విధాలుగా గత YSR ప్రభుత్వం యొక్క (2004-2009) విధానాలునే అనుసరిస్తూ వున్నది. నయా ఉదారవాద-ఆర్థిక పాప్యులిజం దిశగా "ప్రత్యక్ష నగదు బదిలీని" (ఉదా, రైతుభరోసా, విద్యా దీవెన, వృధ్ధాప్య పింఛన్లు,

అమ్మఒడి మొదలైనవి) అమలు పరుస్తూ ఉంది. అయితే, అనేక ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలిపోయి ఉన్నాయి. రాష్ట్ర ప్రజలకు ఉపాధిని కల్పిస్తూ రాష్ట్రాభివృద్ధికి ఆర్థికావృద్ధిని వేగవంతం చేసే ప్రధాన ఆర్థిక వాహకం ఎక్కడుంది? ఆర్థిక పురోగతి వాహకమే లేనట్లయితే అటువంటి రాష్ట్రం అనుసరించే ప్రధాన ఆర్థిక విధానాలు ఏమిటి? వ్యవసాయ రంగం ఎలా అభివృద్ధి చెందుతోంది? రాష్ట్రంలో భూమి, జెండర్ జీవనోపాదుల డైనమిక్స్ ఏమిటి? ఈ కాలంలో ఏపీలోని వివిధ ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందాయి? ఈ కాలంలో కుల గతిశీలత ఎలా బయటపడింది? మూడు రాజధానులకు అనుకూలంగా అమరావతిని గాలికి వదిలేసినట్లు కనిపిస్తున్నందున ఏపీ రాజధాని అంశంపై స్పష్టత ఏమిటి? ఈ కాలంలో ఏ విధమైన ఇతర పట్టణాల డైనమిక్స్ (అధికారిక-అనధికారిక రంగం, భూమి, స్పెక్యులేషన్, ఉపాధి) ఉద్భవించాయి? రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రాజకీయాలపై వికేంద్రీకరణ యొక్క హేతుబద్ధత ఏమిటి? దశాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా వీటితోపాటు ఇతర ముఖ్యమైన అంశాలపై చర్చించేందుకు ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఆంధ్రప్రదేశ్ (IRAP) రెండు రోజుల సెమినార్‌ను నిర్వహిస్తోంది. ప్రతిపాదిత కార్యక్రమం క్రింది విధంగా ఉంటుంది.

**సెమినార్ కార్యక్రమాలు**

**1వ రోజు (12 ఆగస్టు, 2023)**

**సెమినార్ పరిచయం (ఉదయం 10.15 నుండి 10.30 వరకు)**

**సెషన్ I: రాజకీయ ఆర్థికాభివృద్ధి** **ఉదయం 10.30 - 12.15 వరకు**

**అధ్యక్షత: ఉషా సీతాలక్ష్మి**

1. ***2014 నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఆర్థిక వృద్ధి, పంపిణీ గురించి*** **డా. వంశీవకుళాభరణం; డా. శ్రీపాద్ మోతిరాం, మసాచుసెట్స్ యూనివర్సిటీ.**
2. ***కౌలు రైతులు, పంట సాగుదారుల హక్కుల చట్టం 2019 గురించి*** **కన్నెగంటి రవి, రైతు స్వరాజ్య వేదిక.**
3. ***ఆగ్రో - ప్రాసెసింగ్ చైన్స్, కాంట్రాక్ట్ ఫార్మింగ్ అగ్రికల్చరల్ మార్కెట్లను గురించి*** **ప్రొ. పురేంద్రప్రసాద్, చిన్న రంగయ్య, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.**

*****భోజనం: మధ్యాహ్నం 12.15 నుండి 1.30 వరకు*****

**సెషన్ II: ఎ.పి. లో భూ సమస్యలు – ప్యానెల్ చర్చ (మధ్నాహ్నం 1.30 నుండి 3.15 వరకు)**

**అధ్యక్షత: డా. వి.రాజగోపాల్**

1. ***భూ సమస్యల అవగాహన మీద*** **సి. వెంకటేశ్వర్లు ఎ.పి.వ్యవసాయ కార్మిక సంఘం.**
2. ***మహిళల భూమి హక్కులు, గ్రామీణ జీవనోపాధులు*** ***ఉషాసీతాలక్ష్మి,*** **మకాం.**
3. **భూమి, ఆదివాసీ సమస్యలు అజయ్ కుమార్, జాతీయ కార్యదర్శి, అఖిల భారతీయ వ్యవసాయ & గ్రామీణ కార్మిక సంఘం.**

*****టీ బ్రేక్: 3:15 - 3.30PM*****

**సెషన్ III: రాష్ట్రం, ప్రాంతం, అభివృద్ధి (మ. 3.30 – సా 5:00 వరకు).**

**అధ్యక్షత: సయ్యద్ బాషా.**

1. **రాయలసీమ - మోసపోయిన పవిత్ర భూమి దశరథరామిరెడ్డి రాయలసీమ సాగునీటి సాధన సమితి.**
   **అనంతపురం కరువు, నీళ్ళు, వ్యవసాయం యస్.యం. బాషా.**
2. **ఉత్తరాంధ్ర ప్రాంతం – అభివృద్ధి రాజకీయాలు గురించి రవితేజ రాంబార్కి, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.**
3. **దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రాంతం - అభివృద్ధి రాజకీయాలు గురించి అంజిరెడ్డి, నాగార్జున యూనివర్సిటీ**

**2వ రోజు (13 ఆగస్టు, 2023)**

**సెషన్ IV: కులం, రాజకీయాలు, అభివృద్ధి (ఉ. 9.30 నుండి 11.00 వరకు).**

**అధ్యక్షత: మోహన్ రావు**

1. **ఆంధ్రప్రదేశ్ లో కులం, రాజకీయాల గురించి** వినయకుమార్ కొరవి, దళిత ఉద్యమ నాయకులు.
2. **కోన సీమా లేక కులాల సీమ** డా. సతీష్ చెన్నూరు, సి.యస్.యస్.యస్. కలకత్తా.
3. **సంక్షేమం, రాజకీయాలు, నగదు బదిలీ పథకాలు గురించి** గోపాలరావు, ఎ.పి. అధ్యయన వేదిక.

*****టీ బ్రేక్ 11-11.15 AM*****

**సెషన్ V: పట్టణ సమస్యలు - రాజధాని నగరం, పట్టణ సంస్కరణలు మరియు అనధికారిక రంగం (11:15–12:45 వరకు).**

**అధ్యక్షత: శ్రీపాద్ మోతీరాం**

1. **రాజధాని నగరం/నగరాలు: విమర్శనాత్మక పరిశీలనలు** ప్రొ. సి. రామచంద్రయ్య (రిటైర్డ్), సెస్, హైదరాబాద్; ప్రొ. పురేంద్రప్రసాద్, యూనివర్సిటీఅఫ్ హైదరాబాద్
2. **చిన్న పట్టణాలు, నేత కార్మికులు, అభివృద్ధి గురించి** మోహన రావు, రాష్ట్ర చేనేత జన సమాఖ్య
3. **విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్టంలో కార్మికుల పరిస్థితులు** యం.ఏ. గఫ్ఫూర్. సి.ఐ.టి.యు జాతీయ నాయకులు

*****లంచ్ బ్రేక్ 12:45 - 2:00 pm*****

**సెషన్ VI: సామాజిక రంగాలు – విద్య, ఆరోగ్యం (2:00-3:30 PM).**

**అధ్యక్షత: రామచంద్రయ్య**

1. **విద్య ప్రైవేటీకరణ గురించి** రాఘవరెడ్డి, ఉపాధ్యాయులు, ప్రకాశం జిల్లా
2. **ఆరోగ్య సంరక్షణ ప్రైవేటీకరణ గురించి** డా. యస్.కె. కలేషా సాహెబ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ సర్జన్, నెల్లూరు

**ముగింపు వ్యాఖ్యలు: మ 3:30 – 3:45**

**Institute for Research on Andhra Pradesh (IRAP)**

www.irap.org.in

For details: +91-7989670811 (D Chinna Rangaiah), +91-9490193506 (Raviteja)